క్లుప్తంగా

వడగాడ్పులకు అప్రమత్తంగా ఉండండి


కరవది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణి

ఒంగోలు రూరల్: ప్రస్తుత వేసవిలో విప రీతంగా కాస్తున్న ఎండలకు తోడు వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరవది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాణి సూచించారు. కరవది పీహెచ్‌సీలోని ఆమె కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లా డారు. ప్రస్తుతం పగలు 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్ర తలు నమోదవుతూ సాయంత్రం ఈదురుగాలు లతో కూడిన వర్షం కొన్ని గ్రామాల్లో కురుస్తోం దని తెలిపారు. దీనివలన తీరప్రాంత గ్రామాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతున్నాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితి అనారోగ్యాలకు కారణం కావచ్చన్నారు. ఉపాధి హామీ కూలీలు, ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికులు ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, సాయం త్రం 4 నుంచి 7 గంటల వరకు మాత్రమే పనులు చేసుకోవాలని సూచించారు. వడదెబ్బ సోకితే కొన్నిసార్లు ప్రాణాపాయం సంభవిస్తుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకుని అప్రమత్తం గా ఉండాలని కోరారు. అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, చేసినా పూర్తి జాగ్ర త్తలు తీసుకోవాలని, తాగునీరు వెంట ఉం చుకోవాలని, తలపై వస్త్రాన్ని లేదా టోపీ ధరిం చాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిం చిన వెంటనే ధరించి ఉన్న వస్త్రాలు ఒదులుగా చేసి లేదా తొలగించి నుదిటి నుంచి కాళ్ల వరకు శరీర ఉష్ణోగ్రత తగ్గించేలా తడిగుడ్డతో తరచూ తుడవాలన్నారు. శరీర ఉష్ణోగ్రత 103 నుంచి 104 వరకు పెరిగిపోతున్న నేపథ్యంలో నుదిటిపై చల్లని వస్త్రం ఉంచాలన్నారు. స్పృహలో ఉన్న పక్షంలో ప్రభుత్వం అందజేసిన గ్లూకోజ్‌గానీ, కొబ్బరినీళ్లు, మంచినీరు తాగించాలన్నారు. సమీ పంలోని ఆశా, ఏఎన్‌ఎంలను సంప్రదించిన అనంతరం గ్రామ వెల్‌నెస్ సెంటర్‌కుగానీ, పీహె చ్‌సీకిగానీ ఆలస్యం లేకుండా తరలించి ప్రాణా పాయం నుంచి తప్పించాలని డాక్టర్ ఎస్.వాణి సూచించారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఒంగోలు: డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒం గోలు డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రజలు తమ సమస్యలను, సలహాలను 9959225695 మొబైల్ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

20న మండల సర్వసభ్య సమావేశం

మద్దిపాడు: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, మం డల స్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు. సమావేశానికి వచ్చే అధికారులు తమ శాఖల పురోగతిపై నివేదికలు ఇవ్వాలని ఆమె సూచిం చారు. అధికారులు సమావేశానికి హాజరుకా కపోతే శాఖాపరమైన చర్యలకు ఉన్నతాధికారు లకు సిఫార్సు చేస్తామని ఆమె తెలిపారు.

పల్లెలదే పైచేయి..!

- ఒంగోలు నియోజకవర్గంలోని గ్రామాల్లో 90 శాతానికిపైగా పోలింగ్ నమోదు
- ఒంగోలు నగరంలో 82 శాతమే నమోదవగా, ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని గ్రామాల్లో 90 శాతం దాటిన పోలింగ్


మడనూరులో సాయంత్రం 6.30 గంటలకు కూడా అధిక సంఖ్యలో ఉన్న ఓటర్లు (ఫైల్)

ఒంగోలు: ఒంగోలు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది. నియో జకవర్గంలోని ఒంగోలు నగరంలో కంటే ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని గ్రామాల్లోనే అధికంగా పోలింగ్ శాతం నమోదైంది. ఒంగోలు మండలం లోని గ్రామాల్లో 92.42 శాతం పోలింగ్ నమో దవగా, కొత్తపట్నం మండలంలోని గ్రామాల్లో 91.26 శాతం నమోదైంది. ఒంగోలు నగరంలో 82.04 శాతం మాత్రమే నమోదైంది. 2019 ఎన్నికల్లోనూ ఒంగోలు నగరంలో 80.86 శాతం మాత్రమే పోలింగ్ నమోదవగా, ఒంగోలు మండలంలోని గ్రామాల్లో 91.01 శాతం, కొత్త పట్నం మండలంలోని గ్రామాల్లో 88.58 శాతం పోలింగ్ నమోదైంది. 2019, 2024 రెండు ఎన్నికల్లోనూ పోలింగ్ శాతంలో పల్లెలదే పైచేయిగా ఉంది.



ఒంగోలు మండలంలో...

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో మొత్తం 20,429 మంది ఓటర్లు ఉండగా, వారిలో 18,891 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 9,917 మంది పురుషులకుగానూ 9,216 మంది, 10,511 మంది మహిళలకుగానూ 9,675 మంది ఓటు వేశారు. ఒక థర్డ్ జెండర్ ఉండగా, ఓటు వేయలేదు.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి...

పోలింగ్ బూత్ నంబర్	పోలింగ్ బూత్ ప్రాంతం	మొత్తం పురుషుల ఓట్లు	పోలైన పురుషుల ఓట్లు	మొత్తం మహిళా ఓటర్లు	పోలైన మహిళల ఓట్లు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు
1	మండువవారిపాలెం అంబేద్కర్ నగర్	216	208	238	210	454	418
2	మండువవారిపాలెం (పాటిమీదపాలెం)	278	241	306	262	584	503
7	వలేటివారిపాలెం	531	472	603	562	1134	1034
11	దశరాజుపల్లి	283	273	312	297	595	570
12	కరవది గ్రామ సచివాలయం	407	353	461	403	868	756
13	కరవది జెడ్పీ స్కూల్, ఒకటో గది	263	229	256	230	519	459
14	కరవది జెడ్పీ స్కూల్, నాలుగో గది	426	404	471	391	897	795
15	కరవది ఎంపీపీ స్కూల్ ఒకటో గది	437	392	508	479	945	871
16	కరవది ఎంపీపీ స్కూల్ రెండో గది	426	408	446	410	872	818
17	కరవది తూర్పుహరిజనవాడ ఎంపీపీ స్కూల్	283	272	270	263	553	535
18	ఉలిచి జెడ్పీ హైస్కూల్ రెండో గది	224	200	233	199	457	399
19	ఉలిచి జెడ్పీ హైస్కూల్ ఒకటో గది	338	298	379	338	717	636
20	ఉలిచి ఎస్‌సీ కాలనీ ఎంపీపీ స్కూల్	446	426	473	443	920	869
21	బొద్దులూరువారిపాలెం	244	223	275	251	519	474
22	దేవరంపాడు ఎస్సీకాలనీ	430	407	482	437	912	844
23	దేవరంపాడు పంచాయతీ కార్యాలయం	178	151	169	151	347	302
24	చింతాయిగారిపాలెం	416	407	374	348	790	755
25	పెద్ద దేవరంపాడు	284	277	270	265	554	542
26	గుండాయపాలెం ఎంపీయూపీ స్కూల్ ఒకటో గది	373	364	401	382	774	746
27	గుండాయపాలెం ఎంపీయూపీ స్కూల్ రెండో గది	381	367	424	408	805	775
28	పాతపాడు	225	217	207	197	432	414
29	చేజర్ల	509	460	505	488	1014	948
196	సర్వేరెడ్డిపాలెం ఎంపీయూపీ స్కూల్, గది 4	525	478	572	534	1097	1012
197	సర్వేరెడ్డిపాలెం, ఎంపీయూపీ స్కూల్, గది 2	287	274	287	277	574	551
198	యరజర్ల, ఎంపీయూపీ స్కూల్, గది నంబర్ 1	352	323	418	362	770	685
199	యరజర్ల, ఎంపీయూపీ స్కూల్, గది నంబర్ 2	368	333	358	328	726	661
200	యరజర్ల పాత పంచాయతీ భవనం	475	451	519	480	994	931
201	మంగళాద్రిపురం	312	308	294	280	606	588
మొత్తం		9917	9216	10511	9675	20429	18891

కొత్తపట్నం మండలంలో...

మండల పరిధిలో మొత్తం 53 పోలింగ్ బూత్‌లున్నాయి. వీటి పరిధిలో 20,763 మంది పురుష ఓటర్లకుగానూ 19,088 మంది(91.93 శాతం) ఓటేశారు. 21,712 మంది మహిళా ఓటర్లకుగానూ 19,557 మంది (90.07 శాతం) ఓటేశారు.

కొత్తపట్నం మండలంలోని గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి...

పోలింగ్ బూత్ నంబర్	పోలింగ్ బూత్ ప్రాంతం	మొత్తం పురుషుల ఓట్లు	పోలైన పురుషుల ఓట్లు	మొత్తం మహిళల ఓట్లు	పోలైన మహిళల ఓట్లు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు
207	ఆలూరు, ఎంపీపీఎస్ అదనపు తరగతి గది	414	374	451	401	865	775
208	ఆలూరు, ఎంపీపీఎస్, పడమర గది	239	230	244	232	483	462
209	గాదెపాలెం	324	296	341	312	665	608
210	బీరంగుంట	174	170	183	167	357	337
211	గుండమాల, పడమర గది	504	479	471	442	975	921
212	గుండమాల తూర్పుగది	398	385	429	390	827	775
213	మోటుమాల ఒకటో గది	452	411	430	396	882	807
214	మోటుమాల రెండో గది	415	369	402	382	817	751
215	మోటుమాల గ్రామ సచివాలయం	347	321	354	321	701	642
216	పాదర్తి	597	566	641	600	1238	1166
217	రంగాయపాలెం ఒకటో గది	365	331	410	375	775	706
218	రంగాయపాలెం రెండో గది	283	267	312	295	595	562
219	కె.పల్లెపాలెం ఎంపీయూపీ స్కూల్, గది 1	503	473	494	467	997	940
220	కె.పల్లెపాలెం ఎంపీయూపీ స్కూల్, గది 3	442	416	455	428	897	844
221	కె.పల్లెపాలెం ఎంపీయూపీ స్కూల్, గది 2	486	454	458	427	944	881
222	కె.పల్లెపాలెం ఎంపీయూపీ స్కూల్, గది 4	504	474	498	471	1002	945
223	గమళ్లపాలెం, డీపీఈపీ భవనం గది 1	611	607	630	600	1241	1207
224	గమళ్లపాలెం డీపీఈపీ భవనం గది 2	411	384	434	405	845	789
225	గమళ్లపాలెం, జెడ్పీ స్కూల్, గది 1	211	209	210	203	421	412
226	కొత్తపట్నం జెడ్పీహెచ్ఎస్ గది 2	401	349	413	347	814	696
227	కొత్తపట్నం జెడ్పీహెచ్ఎస్ తూర్పు గది 1	393	353	434	336	827	689
228	కొత్తపట్నం జెడ్పీహెచ్ఎస్ తూర్పు గది 1	426	385	461	397	887	782
229	కొత్తపట్నం రెడ్డిపాలెం	579	415	646	535	1225	950
230	కొత్తపట్నం ఈతముక్కల రోడ్డు, గది 1	442	399	409	359	851	758
231	కొత్తపట్నం ఈతముక్కల రోడ్డు, గది 4	293	274	303	281	596	555
232	కొత్తపట్నం ఈతముక్కల రోడ్డు, గది 2	386	360	389	352	775	712
233	కొత్తపట్నం ఈతముక్కల రోడ్డు, గది 3	346	325	373	346	719	671
234	అల్లూరు, అంబేద్కర్ నగర్ గది 2	427	380	431	391	858	771
235	అల్లూరు, అంబేద్కర్ నగర్ గది 1	413	372	440	428	853	800
236	అల్లూరు, ఎంపీపీ స్కూల్, గది 1	376	330	389	314	765	644
237	అల్లూరు, ఎంపీపీ స్కూల్, గది 1(న్యూ)	290	276	306	275	596	551
238	అల్లూరు, మెయిన్ బిల్డింగ్, గది 3	365	341	412	372	777	713
239	అల్లూరు, మెయిన్ బిల్డింగ్, గది 2	320	304	345	322	665	626
240	అల్లూరు, తిమ్మరాజు యానాది కాలనీ	204	197	218	212	422	409
241	రాజుపాలెం-మెయిన్, గది 1	516	459	541	483	1057	942
242	రాజుపాలెం-మెయిన్, గది 2	305	300	332	289	637	589
243	రాజుపాలెం-దక్షిణం -గది 1	414	385	392	366	806	751
244	రాజుపాలెం, దక్షిణం- గది 2	275	259	258	249	533	508
245	ఈతముక్కల, జెడ్పీహెచ్ఎస్ పడమర గది 1	388	353	404	355	792	708
246	ఈతముక్కల, జెడ్పీహెచ్ఎస్, దక్షిణం గది 1	240	221	273	246	513	467
247	ఈతముక్కల, జెడ్పీహెచ్ఎస్ పడమర గది 2	478	423	494	399	972	822
248	ఈతముక్కల, జెడ్పీహెచ్ఎస్, దక్షిణం గది 2	394	330	452	373	846	703
249	ఈతముక్కల, జెడ్పీహెచ్ఎస్, దక్షిణం గది 3	405	358	389	340	794	698
250	ఈతముక్కల పల్లెపాలెం	466	438	503	466	969	904
251	ఈతముక్కల సంజీవయ్య యానాది కాలనీ గది 1	396	344	428	373	824	717
252	ఈతముక్కల సంజీవయ్య యానాది కాలనీ గది 2	256	241	288	262	544	503
253	సంకువానిగుంట	233	207	270	243	503	450
254	మడనూరు, తూర్పు గది 1	564	551	585	505	1149	1056
255	మడనూరు, తూర్పుగది 2	459	401	606	531	1065	932
256	మడనూరు, ఉత్తరం గది 1	403	383	353	298	756	681
257	మడనూరు, ఉత్తరం గది 2	397	362	469	420	866	782
258	మడనూరు పట్టపుపాలెం	516	512	543	482	1059	994
259	స్వర్ణాంధ్ర పట్టపుపాలెం	317	285	316	296	633	581
మొత్తం		20763	19088	21712	19557	42475	38645

నేటి నుంచి కన్యకాపరమేశ్వరి జయంతి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వాసవీ కోలాట భజన మండలి సభ్యులు

ఒంగోలు మెట్రో: వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి పుట్టి నరోజు సందర్భంగా ఒంగోలు శ్రీ వాసవీ కన్యకాపర మేశ్వరి అమ్మవారి వీధిలో కొలువైయున్న ఆలయం లో వైశాఖ శుద్ధ అష్టమి 16వ తేదీ గురువారం మొదలు వైశాఖ శుద్ధ దశమి 18వ తేదీ శనివారం వరకు మూడు రోజుల పాటు నగరోత్సవ కార్య క్రమాలు నిర్వహించనున్నారు. సంబంధిత కరపత్రా లను శ్రీ వాసవీ కోలాట భజన మండలి సభ్యులు గుడి ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను వివరించారు. 16వ తేదీ ఉదయం ఆరు గంటలకు మంగళ వాయిద్యాలతో 108 కలశాలతో 108 మంది మహిళలు శోభాయా త్రగా స్థానిక రంగారాయుని చెరువు వద్ద నుంచి తీర్థం తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం చేస్తారని చెప్పారు. అనంతరం అలంకరణ, అర్చన, పూజాది కార్యక్రమాలు, సాయంత్రం ఐదు గంటలకు గాంధీ రోడ్డు అనంత కోదండరామస్వామి దేవస్థానం నుం చి ఊరేగింపుగా సారె తీసుకొచ్చి అమ్మవారికి సమరి ్పంచడం జరుగుతుందన్నారు. అనంతరం గుడి ఉత్సవం, మంత్రపుష్పం, ప్రసాద వినియోగం జరు గుతాయన్నారు. 17వ తేదీ ఉదయం ఏడు గంటలకు అమ్మవారికి దధియతో అభిషేకం, అలంకరణ, పూజాది కార్యక్రమాలు, సాయంత్రం ఐదు గం టలకు అమ్మవారికి చందనాలంకారం, వాసవీ క్లబ్స్ సంయుక్తంగా ఊరేగింపుగా తీసుకొచ్చిన మల్లెలతో లక్ష మల్లెల అర్చన, తదుపరి గుడి ఉత్సవం, పూజాది కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 18వ తేదీ ఉదయం ఏడు గంటలకు పంచామృతాలతో అభిషేకం, పది గంటలకు 108 మంది కన్నెపిల్లలచే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, సాయం త్రం ఆరు గంటలకు అమ్మవారికి నగరోత్సవం అం గరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వివరిం చారు. రాత్రి ఏడు గంటలకు అన్నకూటోత్సవం, ప్రసాద వినియోగం జరుగుతాయని వివరించారు. భక్తులందరూ పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

కారు..పాల వాహనం ఢీ

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని తూర్పుగంగవరంలో కారు- పాల వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. కారు ముందు భాగం ధ్వంసమైంది. బొద్దికూరపాడు నుంచి దర్శి వెళ్తున్న కారు తూర్పుగంగవరంలో రోడ్డుపైకి వస్తున్న సమయంలో ఒంగోలు నుంచి తూర్పుగంగవరంలోకి వస్తున్న పాల వాహనం.. కారును ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు లేక పోవడంతో పాటు ఆ సమయంలో ఆ మార్గంలో పాదచారులు ఎవరూ లేక పోవ డంతో ప్రమాదం తప్పింది.

గిరిజన గురుకుల విద్యాలయంలో దరఖాస్తుల ఆహ్వానం

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు గిరిజన సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య తెలిపారు. 2024–25 సంవత్సరానికి మూడో తరగతిలో 40 సీట్లు, నాల్గవ తరగ తిలో 35 సీట్లు, ఐదో తరగతిలో 26 సీట్లు, ఆరో తరగతిలో 21 సీట్లు, ఏడో తరగతిలో 7 సీట్లు, 8 వ తరగతిలో 10 సీట్లు, 9వ తరగతిలో 21 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయిస్తామన్నారు. వివరాలకు 8639256806 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రూ.119 కోట్ల పొగాకు అమ్మకాలు


టంగుటూరులో వేలంలో పాల్గొన్న వ్యాపారులు


మాట్లాడుతున్న వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్

కొండపి(సింగరాయకొండ): నాలుగు రౌండ్లలో సుమారు రూ.119 కోట్ల పొగాకు అమ్మకాలు జరిగి నట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలి పారు. వేలం కేంద్రంలో 57 రోజుల నుంచి పొగాకు వేలం జరుగుతుందని, ఇప్పటి వరకు నాలుగు రౌండ్ల వేలం నిర్వహించామన్నారు. నాలుగు రౌండ్లలో సరాసరి ధర రూ.236.84, గరిష్ట ధర రూ.300, కనిష్ట ధర రూ. 205 పలికిందని పేర్కొన్నారు. అమ్మకాలు జరిగిన పొగాకులో బ్రైట్ గ్రేడ్ 15 శాతం, మీడియం గ్రేడ్ 16 శాతం, లో గ్రేడ్ 69 శాతం ఉందన్నారు. ఇప్పటి వరకు 42 కంపెనీల వ్యాపారులు వేలంలో పాల్గొన్నారు. గురువారం నుంచి వేలంలో ఐదో రౌండ్ వేలం ప్రారంభం అవుతుందని తెలిపారు.

కొండపి(సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ.264.01 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. వ్యాపా రులు వెన్నూరు, చిన్నవెంకన్నపాలెం గ్రామాలకు చెందిన రైతులు 826 బేళ్లను తీసుకొని రాగా 781 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కార ణాలతో 45 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ 300, కనిష్ట ధర రూ.205.సరాసరి ధర రూ.264.01 పలికింది. వేలంలో 21 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధ వారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ. 264.65 పలికింది. రీజియన్‌లోని అన్ని వేలం కేంద్రాల కన్నా అధికంగా నమోదైంది. వేలం కేం ద్రానికి ఆలకూరపాడు, రావివారిపాలెం, అనంత వరం, పాలేటిపాడు, జయవరం గ్రామాలకు చెం దిన రైతులు వేలానికి 1043 బేళ్లను వేలానికి తీసుకు రాగా 987 బేళ్లను కొనుగోలు చేసి 56 బేళ్లను తిరస్క రించారు. గరిష్ట ధర రూ.300, కనిష్ట ధర రూ.205, సరాసరి రూ. 264.65 ధర పలికింది. వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహనాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

అనాథలను అక్కున చేర్చుకున్న కాశయ్య

కురిచేడు: మండలంలోని శ్రీకరుణా వృద్ధాశ్రమం నిర్వాహకుడు కాశయ్య బుధవారం నరసరావుపేట రైల్వేస్టే షన్ సమీపంలో ఉన్న ఇద్దరు అనాథ వృద్ధులను తన ఆశ్రమానికి తీసుకొచ్చారు. పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న నారా యణమూర్తి ఇచ్చిన సమాచారం మేరకు నరసరావుపేట వెళ్లి వారిని తీసుకొచ్చినట్లు కాశయ్య తెలిపారు. ఓ వృద్ధురాలు, వృద్ధుడు దిక్కు లేని స్థితిలో చెట్లకింద తలదాచుకుంటు న్నారు. వారితో అక్కడే స్నానం చేయించి దుస్తులు ఆశ్రమానికి తీసు కొచ్చారు.

మార్కెట్లోకి మహీంద్ర కొత్త కారు


కారును ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సుశీల

ఒంగోలు: మార్కెట్లోకి మహీంద్ర ఎక్స్‌యూవీ త్రీఎక్స్‌ఓ కారు వచ్చేసింది. ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంట వద్ద మహీంద్ర షోరూంలో ఈ నూతన వాహనాన్ని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆర్.సుశీల బుధవారం ఆవిష్కరించారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ మార్కెట్లోకి నూతన హంగులతో మహీంద్ర కొత్త కారు రావడం శుభ పరిణామం అని అన్నారు. సీఈవో కె.యశ్వంత్ మాట్లాడుతూ మంచి ఫిట్నెస్, సౌక ర్యాలతో రూపుదిద్దుకున్న ఈ కారు అందరినీ ఆకట్టుకుంటుందన్న నమ్మకం ఉందన్నారు. అనుకూలమైన ధరకు కారు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె.మణిచంద్ర, సేల్స్ మేనేజర్ పి.శేషుబాబు, బి.శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.